**విషయము నెం. 57 :** -13-

రి.క.నెం.1026/87/ఎఫ్1.

గౌరవనీయులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి గారు విశాఖపట్నం ఇటీవల వచ్చిన సందర్భము విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం చాటల ప్రక్కలవున్న గవర్నమెంటు వారి భూములను వినియోగించుకొని సెటిల్మెంటు టౌను మరియు రింగు రోడ్డులు, సర్కులర్ రైల్వేలు, రోడ్ల వెడల్పు చేయుటకు, పార్కులు నిర్మించుటకు, ఆట స్థలములు నిర్మించుటకు, చెట్లు నాటుటకు, మొదలగునవి చేయుటకు ఉపయోగించమని చెప్పియున్నారు. మరియు అట్టి అభివృద్ధి కార్యక్రమములు చేపట్టునపుడు గవరుమెంటు భూములు ఉపయోగము ఒక పట్టణ ప్రాంతమునకే కాకుండా పట్టణ చుట్టు ప్రక్కలవున్న సమాజాభివృద్ధికి గవరుమెంటు వారి సహాయముతో పనిచేయవలెనని ఆదేశించినారు.

పై విషయములను అనుసరించి విశాఖపట్నం చుట్టు ప్రక్కల వున్న ఖాళీ స్థలములు ప్రధానముగా గుర్తించి, 2428 ఎకరాల భూమిలో యీ క్రింది స్థలములు గుర్తించబడినవి.

ప్రతిపాదించిన సెటిల్మెంటు టౌన్ షిప్‌లు

| వరుస నెం. | టౌన్ షిప్ పేరు | ప్రైవేటు భూములు ఎకరాలు | ఉడా ఎక్విజిషన్‌లో ఉన్న భూములు | గవరుమెంటు భూములు | మొత్తం ఎకరాలు |
|---|---|---|---|---|---|
| 1. | కూర్మన్నపాలెం | 180-37 | 17-28 | 56-45 | 254-10 |
| 2. | వేపగుంట | 154-79 | 58-38 | 230-48 | 443-65 |
| 3. | రిషికొండ-1 | — | — | 182-00 | 182-00 |
| 4. | ఎండాడ | 241-83 | — | 115-47 | 357-30 |
| 5. | రిషికొండ-2 | — | — | 46-87 | 46-87 |
| 6. | కొమ్మాది | — | — | 303-00 | 303-00 |
| 7. | కాపులుప్పాడ | — | — | 287-00 | 287-00 |
| 8. | మర్రిపాలెం | 32-50 | — | 28-79 | 61-29 |
| 9. | పెదముషిడివాడ | 31-45 | — | 84-04 | 115-49 |
| 10. | పరదేశిపాలెం | 141-12 | — | 150-96 | 292-08 |
| | | 782-06 | 75-66 | 1485-06 | 2342-78 |

పైన ప్రతిపాదించిన ఏరియాలో సెటిల్మెంటు టౌను షిప్‌లు అభివృద్ధి చేయుటకు యీ క్రింది ప్రతిపాదనలు గవరుమెంటు ఆమోదము కొరకు పంపించడమైనది.

సెటిల్మెంటు టౌన్ షిప్‌లకు గుర్తించబడిన భూములు విశాఖపట్నం జిల్లా కలెక్టరు వారిచే వాటియొక్క మార్కెట్ విలువ కట్టిన తరువాత నగరాభివృద్ధి సంస్థకు అప్పగించవలయును. గవరుమెంటు భూములు విలువ జిల్లా కలెక్టరు వారిచే నిర్ణయించబడిన తరువాత మాస్టరు ప్లాను అమలు చేయుటకు నగరాభివృద్ధి సంస్థచే ఈ క్రింది విధముగా ఉపయోగించుకొనబడవలయును.

/ఇంకావుంది/

(ఎ) మాస్టరు ప్లాను రోడ్లు, రింగు రోడ్డు, ఓవర్ బ్రిడ్జి రోడ్లుతో సహా.

(బి) సర్కులర్ రైల్వేలు.

(సి) విద్య, వైద్య, సాంకేతిక, సదుపాయములకు.

(డి) పార్కులు, ఆట స్థలములు, చెట్లు నాటుట మొదలగు అభివృద్ధి కార్యక్రమములకు.

<u>ప్రాజెక్టు విలువ అమలు చేయుట :</u>

చదరపు గజమునకు అభివృద్ధి చేయుటకు రూ.85/-లు నుంచి రూ.100/-లు వరకు అంచనా వేయబడినది. యిది పది స్కీములకు పరిపాలన పర్యవేక్షణ ఛార్జిలుతో కలిపి చూడబడినది. మార్జిన్ మనీ క్రింద చదరపు గజమునకు రూ.10/-లు గవర్నమెంటు వారికి కట్టవలసి యుండును. భూమి విలువ మాస్టరు ప్లాను అమలు చేయుటకు అనగా రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు, పార్కులు మొదలగునవి చేయుటకు ప్రతిపాదించబడెను. సెటిల్మెంటు టౌన్ షిప్పులు అభివృద్ధి చేయుటకు మొత్తం రూ.116-88 కోట్లు అంచనా వేయబడినది. ఇది 1 హెక్టారునకు రూ.4-99 లక్షలు.

<u>కావలసిన సీడు కేపిటల్ :-</u>

పైన ప్రతిపాదించిన సెటిల్మెంటు టౌన్‌షిప్‌లు కొన్ని విభాగములుగా అమలు చేయవచ్చును. సదరు పనులు అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము రూ.4/- కోట్ల రూపాయిలు సీడ్ కేపిటల్‌గా సమకూర్చవలసియున్నది. తరువాత స్కీములు ద్వారా వచ్చిన డబ్బు వినియోగించుకొనవచ్చును. మరియు నగరాభివృద్ధి సంస్థకు మాస్టరు ప్లాను యొక్క పెద్ద పనులు అనగా రింగు రోడ్లు, సర్కులర్ రైల్వేలు, ఓవర్ బ్రిడ్జిలు, విద్యుదీకరణ, పార్కులు, మొదలగునవి చేయుటకు వనరులు సమకూరును.

నగరాభివృద్ధి సంస్థ పై ప్రాజెక్టును ఆమోదించమని కోరుతూ మరియు పై ప్రాజెక్టును ఆమోదము కొరకు గవర్నమెంటు వారికి పంపించిన చర్యను రేటిఫై చేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరడమైనది.



57 ఆమోదించడమైనది.

అధ్యక్షులు.